# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 170 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 17 జూన్ 2025



బిజెపి కార్యాలయం ముందు ధర్నా చేయండి







"భూ భారతి చట్టం"తో దళితులకు న్యాయం జరగాలి





## నేటి నుంచే

# రైతు భరోసా అందచేత



● రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ ● ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు ● సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్,జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు.


మిగతావి 2లో


## మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ



**సైప్రస్,16 (పిసిడబ్ల్యూ న్యూస్):** సైప్రస్‌కు భారత్ అత్యంత విశ్వనీయ దేశమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తెలిపారు. మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం అని అన్నారు. సైప్రస్ దేశం నుంచి ప్రధాని మీడియాతో మాట్లాడుతూ.. సైప్రస్‌కు యూరోపియన్ యూనియన్ అధ్యక్ష పదవి అవకాశం రావడంపై భారత్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. సైప్రస్ నాయకత్వంలో యూరోపియన్


మిగతావి 2లో


## బీఆర్ఎస్ వందేళ్ల

# విధ్వంసం

- సిరిచేసేందుకు రోజుకు 18గంటల కష్టం
- రైతునేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి
- రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం ఉందన్న భట్టి




**రంగారెడ్డి,జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫె సర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరి యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూని వర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటిం చారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి


మిగతావి 2లో




## కాళేశ్వరంతో ఏమాత్రం

# ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు.


మిగతావి 2లో


## దేశంలో 15 ఏళ్ల తర్వాత జనగణనకు

# నోటిఫికేషన్

- విడుదల చేసిన హోంశాఖ



**న్యూఢిల్లీ,జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింపు పక్రియ సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్ల య్యింది. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి


మిగతావి 2లో




## స్థానిక ఎన్నికలపై ముందే

# ఎలా చెబుతారు

- మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ అసహనం

**హైదరాబాద్,16(పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసర మైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మండి పడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో


మిగతావి 2లో


## ఎన్నిసార్లైనా విచారణకు

# వస్తా...

- రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?
- అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు
- జైలు.. కేసులు మాకు కొత్తకాదు..
- ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** అధికారంలో కి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డికెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండి పడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా


మిగతావి 2లో


## స్థానిక ఎన్నికలపై

# త్వరలోనే స్పష్టత

- జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్
- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు



**ములుగు,జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందనిరాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం


మిగతావి 2లో

# మన పర్యాటకులకు సైప్రస్ మంచి ప్రదేశం: మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మరింత మెరుగైన సంబంధాలు ఏర్పడతాయని, భద్రతా మండలిలో భారత్ కు శాశ్వత సభ్యత్వం కోసం సైప్రస్ యూరోపియన్ యూనియన్ మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. సైప్రస్ పర్యటన సరికొత్త అధ్యాయం లిఖించేందుకు సువర్ణావకాశం అని మోడీ చెప్పారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన ద్వైపాక్షిక సంబంధాలకు పునాది అని భారత్- సైప్రస్ సంబంధాలు ఉన్నత శిఖరాలకు చేరుకుంటాయని మోడీ పేర్కొన్నారు.

# దేశంలో 15 ఏళ్ల తర్వాత జనగణనకు నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది. మంచు ఎక్కువగా ఉండే 'కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌తో సహా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జన గణనను నమోదు చేయనున్నాం. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటి లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూర్తి చేయనున్నాం' అని హోంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. ఈసారి జన గణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది.

# స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించకుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రులకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.

# జాయినింగ్ ఆర్డర్ కోసం 20వేలు డిమాండ్

## - ఎసిబికి చిక్కిన ములుగు డిఇవో

**ములుగు,జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో అవినీతి నిరోధక శాఖ దాడు చేసింది. ములుగు జిల్లా డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కన్నాయిగూడెం మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ ఉద్యోగి జాయినింగ్ ఆర్డర్ కోసం డీఈఓ కార్యాలయంలో 20 వేల రూపాయలు లంచంగా డిమాండ్ చేసినట్లు సమాచారం. ముందస్తు సమాచారం మేరకు ఏసీబీ అధికారులు రైడ్ నిర్వహించారు. ఈ సమయంలో డీఈఓ పాణిని, జూనియర్ అసిస్టెంట్ దిలీప్ లు బాధితుడి నుండి 20 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీనితో ఏసీబీ అధికారులు ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రస్తుతం ములుగు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. డీఈఓ కార్యాలయంలో లంచం వంటి వ్యవహారాలు వెలుగులోకి రావడం స్థానికంగా కలకలం రేపింది.

# బండిపై ఎన్నికల కేసు కొట్టివేత

**హైదరాబాద్,జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరట కలిగింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. 2021 నవంబర్ 15న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా భారీ వాహనాలతో కాన్వాయ్ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా.. తాజాగా హైకోర్టు కొట్టివేసింది.

# నేటి నుంచే రైతు భరోసా అందచేత

(మొదటి పేజీ తరువాయి)

ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగలవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక ప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లా డుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తు న్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేల్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా...

(మొదటి పేజీ తరువాయి)

వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదని తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్ప ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు.

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

(మొదటి పేజీ తరువాయి)



రచించాలని అనుకుంటుంన్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటుంన్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# బిజెపి కార్యాలయం ముందు ధర్నా చేయండి


- నిధుల కోసం కిషన్ రెడ్డిని నిలదీయండి
- బిజెపి కార్పోరేటర్ల ధర్నాపై మంత్రి పొన్నం విమర్శలు




**హైదరాబాద్,జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిజెపి కార్పోరేటర్లు సమస్య పరిస్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు. నగర అభివృద్ధి మా బాధ్యత. రాజకీయాలు దానికి అడ్డుకావద్దు అని హెచ్చరించారు. మొత్తంగా కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి బీజేపీ నాయకులు తమ సొంత నేత కిషన్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# "భూ భారతి చట్టం"తో దళితులకు న్యాయం జరగాలి




ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞ బోర్డు
ప్రొసీడింగ్సు




- ఏండ్ల తరబడి ఆక్రమణలో దళితుల భూదాన్ భూములు
- క్రయవిక్రయాలు జరపకూడని భూదాన భూములు, భూ స్వాములు క్రయం పేరుతో రికార్డులలో నమోదు చేయించుకోవడం గమనార్హం
- భూ భారతి చట్టాన్ని అధికారులు పటిష్టంగా అమలు చేయాలి

**ఖమ్మం, జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** భూదాన యజ్ఞ బోర్డు ద్వారా భూమిలేని నిరుపేదలకు భూమి చెందే విధంగా, ఆచార్య వినోబాభావే ద్వారా దళితులకు పంచిన భూమి ఏండ్లుగా ఆక్రమణకు గురై ఉందని, దరఖాస్తులు పరిశీలించి భూ భారతి చట్టంతో అర్హత కలిగిన దళితులకు న్యాయం చేయాలని కొరకొప్పుల రాంబాబు, సీతారాములు, శ్రీను అధికారులను వేడుకున్నారు. సోమవారం ఖమ్మం జిల్లా, ఏనుకూరు మండల పరిధిలోని మేడిపల్లి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. భూ సమస్యల సత్వర పరిష్కారంకొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టాన్ని అధికారులు పటిష్టంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారన్నారు. 1950లో ఆచార్య వినోబాభావే భూమిలేని నిరుపేదలకు భూదాన యజ్ఞ బోర్డు ద్వారా భూములను పంచి ఇచ్చారు. అందులో భాగంగా ఏన్కూర్ లోని దళితులకు మేడేపల్లి సర్వే నెంబర్ 76 లో గల 9.20 ఎకరాల మెట్ట భూమిని పంచి ఇచ్చారు. అట్టి భూమి ఎన్నో ఏండ్లుగా ఆక్రమణకు గురై ఎన్నిసార్లు అధికారులకు దరఖాస్తులు చేసిన ఫలితం దక్కలేదన్నారు. అట్టి భూమిని భూస్వాములు క్రయం పొందినట్టు నాటి కొందరి అధికారుల చొరవతో రికార్డులలో అక్రమ పద్ధతిలో ఎక్కించుకొని అనుభవిస్తున్నారని ఆరోపించారు. భూ భారతి చట్టంతో నైనా దళితుల భూ సమస్య పరిష్కారం కావాలని వారు కోరారు.

# స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి ఎన్నికలు నిర్వహించాలి

- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

**హనుమకొండ, జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనసభ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వహిస్తామని చేసిన వాగ్దానం అమలు కు ప్రభుత్వం ఏం ప్రయత్నం చేస్తున్నదని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ నెలాఖరులో షెడ్యూల్ విడుదలవుతుందని ఆయా జిల్లాల్లో మంత్రులు తెలియజేస్తున్నారని కానీ బీసీ రిజర్వేషన్ గురించి మాత్రం ఎలాంటి ప్రస్తావన చేయడం లేదని అన్నారు. బీసీల రిజర్వేషన్ పై శాసనసభలో ఆమోదించిన బిల్లులు రాష్ట్ర గవర్నర్ ఆమోదించి కేంద్రానికి పంపించిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడేఅన్నచందంగాఉందన్నారఈ బిల్లుపై స్పందించి,9వ షెడ్యూల్లో చేర్చేందుకు ప్రయత్నం చేయడం లేదంటే బిసిల యెడల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల, బీసీ




సంఘాల ప్రతినిధులతో అఖిలపక్షాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చెప్పిన మాట ఏమైందన్నారు. రాష్ట్రంలో ని బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు బీసీ రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకుఒప్పించలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన బీసీల రిజర్వేషన్లు పెంచేందుకు చర్యలు చేపట్టనిచో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

# ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ను ఘనంగా సత్కరించిన పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు

- పీఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల కార్ వెంకటేష్ (ఆర్కే)

**హనుమకొండ, జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండ నరసింహారెడ్డి ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు సమావేశంలో ఘనంగా సన్మానించిన పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల కార్ వెంకటేష్. (ఆర్కే ) సందర్భంలో మాట్లాడుతూ వారి యొక్క సేవలు ప్రభుత్వ కళాశాలలో సుదీర్ఘకాలం 33 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యావేత్తలను తయారుచేసి ప్రభుత్వ కళాశాల నిర్వహణలో ,అడ్మినిస్ట్రేషన్ లో అమోఘమైన సేవలు అందించిన సందర్భంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసంఉత్తమ సేవలను అందించారు అని కొనియాడారు. బి.యన్ రెడ్డి లాంటి లెక్చరర్లు నేడు సమాజంలో చాలా తక్కువ మంది ఉంటారని అంకితభావంతో పనిచేసే వీరు కళాశాలలో పనిచేసే లెక్చరర్ లకు మార్గదర్శకులు అవుతారని పేర్కొన్నారు .గతంలో వీరు ఎస్సార్ విద్యసంస్థల అధినేత వరదారెడ్డి ట్యుటోరియల్ లో కూడా ఫిజిక్స్ లెక్చరర్ గా అనుభవం ఉంది .వీరి స్నేహితులు నేడులైఫ్ లైన్ హాస్పిటల్ చైర్మన్గా కోనసాగడం గొప్ప విశేషం. మరి వీరి భావి జీవితము అష్ట ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి వర్ధిల్లాలని దంపతులను ఆశీర్వదించారు. మరి ఎంతోమంది అధ్యాపకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు రిటైర్మెంట్ అయిన సందర్భంలో ప్రభుత్వం కఠిన వైఖరితో వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,పి అర్ సి ,డిఏలు,నగతురహిత వైద్యము తదితర న్యాయపరమైన అంశాలను పరిశీలించక , సమస్యలు పరిష్కరించక దాటవేస్తున్నందుకు ప్రభుత్వ ఉద్యోగులపై ధమననీతిని ప్రదర్శిస్తున్న ప్రభుత్వం ఉదాసీన వైఖరిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు .అంతేకాకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు హక్కుల కోసం ఇంకా ఎన్ని ఉద్యమాలు చేయాలోభవిష్యత్తులో ప్రభుత్వమే నిర్ణయిస్తుందని ప్రభుత్వ ఉద్యోగులందరూ సకల జనుల సమ్మెకు దీటుగాపోరుబాటకు సమాయత్తం కావాలని



పిలుపునిచ్చారు ఆర్కే వెంకట్.

# మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు జరపాలి

- ఏజెన్సీలో ఉన్న పోలీసు బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలి

**బయ్యారం, జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివాసీలపై జరుపుతున్న యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ జూన్ 17న హైదరాబాదులో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు.ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ఖనీజసంపదను కార్పొరేట్ సంస్థలకు బౌలజాతి కంపెనీలకు అప్పజెప్పటం కోసమే ఆపరేషన్ కగార్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. వివిధ గ్రామాల్లో గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న సందర్భంగా మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు ఫిఫ్త్ షెడ్యూల్ సిక్స్త్ షెడ్యూల్ లో ఉన్న భూభాగాలు అడవుల పై ఆదివాసులకే హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చట్టాలు చెబుతున్నప్పటికీ భారత రాజ్యాంగంలో ఉన్న



హక్కులను కాపాడతామని ప్రమాణం చేసిన మోడీ సర్కార్ వాటి అమలును తుంగలో తొక్కి దేశ సంపదను ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు తెగ నమ్మటానికి చట్ట సవరణ లు చేస్తూ ఆదివాసీల హక్కులను హరించి వేస్తూన్నారు.ప్రశ్నిస్తున్న వారిని అడ్డుపడుతున్న ఆదివాసులను అమానుషంగా హత్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కనీస పౌర.ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తూ 2026 మార్చి చివరి నాటికి నక్సలైట్లను అంతమొందిస్తామని హెచ్చరికలు జారీ చేస్తూ ప్రకటనలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఈ దేశంలో ఉన్న దోపిడీ.పీడన అణిచివేత పేదరికం అసమానతలు లేని నవ సమాజ స్థాపన కోసం పోరాడుతున్న దేశభక్తులైన నక్సలైట్ల ను వారికి సహకరిస్తున్న ఆదివాసులను అమానుషంగా అంతం చేసే అనాగరిక చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌర ప్రజాస్వామ్య హక్కులను కాపాడే వారందరూ గమనిస్తున్నారని అన్నారు.నక్సలిజాన్ని అంతం చేయడం హిట్లర్ కే సాధ్యం కాలేదని గుర్తు చేసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆర్.ఎస్.ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోడీ సర్కార్ ఆపరేషన్ కాగర్ వెంటనే నిలుపుదలచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసులపై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 17న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ పార్టీ శ్రేణులకు. ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## క్లాస్ మెంట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**మొగుళ్లపల్లి, జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** తమతో పాటు కలిసి చదువుకున్న మిత్రునికి ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని రంగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో SSC 2005వ సంవత్సరంలో 10వ తరగతి బ్యాచ్ కు చెందిన అచ్చ మహేందర్ తండ్రి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అచ్చమహేందర్ తో చదువుకున్న స్నేహితులు తమ మిత్రుడికి 20వేల రూపాయల నగదును ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. తమతో చదువుకున్న మిత్రుడు తండ్రి మృతి చెందడంతో ఆర్థిక సహాయం అందించి తోడుగా నిలిచామని పేర్కొన్నారు. వైనాల మహేందర్, బల్తా రాజు, ముస్కా రాజ్ కుమార్, నా మని కృష్ణ మోహన్, కత్తి రాజు, మ్యాదరి రాజేందర్, పావుశెట్టి అశోక్, రత్న చిరంజీవి, బొడ్డుపల్లి సతీష్, అచ్చ రాజయ్య, గాలి సుధాకర్, కో డిమాల శ్రీనివాస్, మంగళంపల్లి రమేష్ పాల్గొన్నారు.

## సప్లమెంటరీలో ఇంటర్ పాస్ అయిన కొడుకు సెలబ్రేషన్ చేసిన తండ్రి



**ములుగు జిల్లా, జున్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలో గల చల్వాయి గ్రామంలో కొడుకు ఇంటర్ చదివి ఒక సబ్జెక్ట్ ఫెయిల్ అవ్వడం జరిగింది దానిని అవమానంగా పిల్లలు ఫీల్ అవుతున్న సందర్భంలో మనోధైర్యం ఇస్తూ పాస్ ఫెయిల్ అవ్వడం అనేది సర్వసాధారణంగా తీసుకొని ఎంతోమంది తల్లిదండ్రుల ర్యాంకులు రావాలి అని చెప్పి ట్యూషన్లు చెప్పిస్తూ కోచింగ్ లో ఇప్పిస్తున్న ఈ రోజులలో మరియు చేతిలో దెబ్బలు తింటూ తిట్లు తింటూ నువ్వు దేనికి పనికిరావు అంటూ తిట్టే ఈ రోజులలో తన కొడుకు ఒక సబ్జెక్టు ఫెయిల్ అయితే తండ్రిగా తన బాధ్యతను నెరవేరుస్తూ ఏం కాదు సబ్జెక్టు ఫెయిల్ అయితే మళ్ళీ రాసుకునే అవకాశం సప్లమెంటరీగా ఉంది అని చెప్పి ధైర్యం చెప్పి మళ్లీ ఫీజు కట్టించి సప్లమెంటరీ లో ఎగ్జామ్ రాపిస్తే ఆ ఎగ్జామ్ లో కొడుకు ఎండి అక్బర్ పాస్ అయి ఇంటికి వచ్చిన తండ్రి తన ఆనందంతో కొడుకుకు కేకు తీసుకొచ్చి ఆ కేక్ మీద ఇంటర్ పాస్ అయి నందుకు సెలబ్రేషన్ అని చెప్పి తన అత్యుత్తమైన తండ్రి మనసును చాటుకున్న సంఘటన చల్వాయి గ్రామంలో నీ తండ్రి ఎండి రఫీ తన కొడుకు ఎండి అక్బర్ సెలబ్రేషన్ చేసుకోవడం చాలామంది గ్రామస్తులు వారిని ఆదర్శంగా తీసుకోవాలి అని చెప్పి అన్నారు

## పరిశుభ్రత పాటించని దుకాణ యజమానులకు భారీగా జరిమానా..




**కరీంనగర్ టౌన్ జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లో పరిశుభ్రత పాటించని దుకాణాలకు భారీగా జరిమానా విధించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. ఆదర్శనగర్ లో గల మద్యం దుకాణదారులు షాపు ముందు, పరిసర ప్రాంతాలతో పాటు డ్రైనేజీలో చెత్త వేసినందుకు రెండు షాపులకు రూ.20,000 జరిమానా, మరో షాప్ కు రూ.10,000 రూ.ల జరిమానా విధించామని పేర్కొన్నారు. నగరంలోని దుకాణ యజమానులు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, లేకపోతే భారీగా జరిమానా విధిస్తామన్నారు.

## ఎంసికే నూతన కమిషనర్‌కు పూలమొక్కను ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు...



**కరీంనగర్ టౌన్ జూన్ 16(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి ప్రఫుల్ దేశాయ్ ని మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి పూలమొక్కను ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గందే మహేష్.



## మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు

**హుజురాబాద్, జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడలో రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజల జీవనం సుసంపన్నం అవుతుందని, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పర్యాయపదమని అభిప్రాయపడ్డారు. మంత్రిని కలిసిన వారిలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ సొల్లు సారయ్య, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సొల్లు బాబు, మాల మహానాడు నాయకుడు పాక సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండెపు సారంగపాణి, కరీంనగర్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ బండి మల్లేశం, కత్తెర మల్ల సదానందం తదితరులు ఉన్నారు. తమను కలిసిన వారందరికీ మంత్రి వివేక్ వెంకటస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు నేస్తం ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖీ వీడియో కాన్ఫరెన్స్



**బయ్యారం, జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రైతు నేస్తం, ముఖ్యమంత్రితో రైతుల ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం సోమవారం బయ్యారం మండల కొత్తపేట రైతు వేదిక హాలులో బయ్యారం మండల తహశీల్దార్ సిహెచ్.నాగరాజు ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రైతులు,స్థానికులు పాల్గొన్నారు.రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్షప్రసారంలో ఆర్ఐ సాయి సందీప్,ఏఈఓ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ బొమ్మకంటి రాంబాబు గ్రామ శాఖ అధ్యక్షులు కార్పోతుల రామ్మూర్తి గారు, బోడా సాయిక్రిష్ణ, నున్నం రామయ్య చల్లా సురేష్, భూక్యా శ్రీను,రైతులుకడియాల వెంకట్రామయ్య,పెనుగొండ పుల్లయ్య,గూగుల్ తావు,బుర్ర శంకరయ్య,పోనక లక్ష్మయ్య,మాచర్ల సుక్కన్న,కామ్ శెట్టి సతీష్,కొప్పుల నాగమణి,మెట్టు బుజ్జమ్మ,అనపర్తి సుశీల,ఇస్లావత్ చిన్న,బుర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో వినతి..



**గార్ల, జూన్ 16 (పిసిడబ్ల్యు న్యూస్):** వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మండలంలోని రైతులకు నూతన పంట రుణాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో ఎస్బిఐ శాఖ మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ రుణమాఫీ అయిన రైతులకు అలాగే కొత్తగా వ్యవసాయ రుణాలు కోరే రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాల వ్యానులను ఆపిన గ్రామ ప్రజలు

**రామన్నపేట జూన్ 16 (పిసిడబ్ల్యు న్యూస్):**రామన్నపేట మండలం ఎన్నారం గ్రామంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలను కాదని ప్రైవేట్ పాఠశాలకు పంపుతున్నారు దీంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రాక తక్కువ సంఖ్య పిల్లలతో పాఠశాల ఎట్లా నడపాలని ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలతో చర్చించారు కొంతమంది గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను పెంచాలని ప్రైవేట్ పాఠశాల వ్యానును ఆపారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక టోకెన్ల జారీ...

● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..





**మానకొండూర్,జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక రవాణా చేయడానికి వీలుగా టోకెన్లు జారీ చేస్తున్నట్టు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని, ఆ నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని చెప్పారు. అందుకు అనుగుణంగా లబ్ధిదారులకు ఇసుక టోకెన్లు అందజేస్తున్నమన్నారు. ఈ టోకెన్లను లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.**చెక్కుల పంపిణీ ప్రక్రియ వేగవంతం:**సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేశామని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. 15వ విడతలో మానకొండూరు మండలంలోని 60 మంది లబ్ధిదారులకు రూ.12,93,00 మంజూరు కాగా వాటిని చెక్కుల రూపంలో ఇప్పుడు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గతంలో మాదిరి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయాలను వెనువెంటనే మంజూరు చేస్తున్నట్టు ఆయన వివరించారు. నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ల ద్వారా లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మీ, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్ళపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాసరెడ్డి రేమిడి తిరుపతిరెడ్డి, బండి మల్లేశం గౌడ్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, కొండ సురేష్, ఎండి ఇర్ఫాన్, నరేష్, కనకం కుమార్, సహదేవ్, గుడాల మహేందర్, సాయి రి దేవయ్య, మడుపు ప్రేమ్ కుమార్, బాకారపు రమేష్, సంతోష్, గొల్లెన కొమురయ్య, నాగిశెట్టి రాజయ్య, తిరుపతి, సత్తయ్య పాల్గొన్నారు.

## ఈ నెల 28తో మాస్టర్ ప్లాన్‌పై సూచనలు... అభ్యంతరాలకు గడువు ముగుస్తుంది...

● గడువు ముగిసిన తర్వాత అభ్యంతరాలు సూచనలు ఇస్తే ప్రయోజనం ఉండదు ● ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలి ● అన్ని అంశాలపై సుడా కార్యాలయంలో సుడా చైర్మన్ అధ్యక్షతన సమావేశం జరిగింది



**కరీంనగర్,జోన్16(పీసీడబ్ల్యూ న్యూస్)** : మున్సిపల్ కార్పోరేషన్ తో పాటు సుడా పరిధిలో నూతన మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రజల నుండి సూచనలు అభ్యంతరాల స్వీకరణ కోసం ఇచ్చిన గడువు ఈ నెల 28 తో ముగియనుందని ఇప్పటివరకు వచ్చిన వాటిని పరిశీలిస్తున్నామని అధికారులు తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన మాస్టర్ ప్లాన్ మరియు ఇతర అంశాలపై సుడా వైస్ చైర్మన్ మరియు మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సమావేశంలో చర్చించారు. దాదాపు ముప్పై సంవత్సరాల తరువాత అమలయ్యే నూతన మాస్టర్ ప్లాన్ పట్ల అందరికి అవగాహన కల్పించడానికి మూడు నెలల సమయం ఇవ్వడమైనదని సమయం ముగిసిన తర్వాత ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తరువాత సూచనలు అభ్యంతరాలు ఇచ్చినా ప్రయోజనం ఉండదని ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో తీసుకరావలసి ఉంటుందని ప్రజలు గమనించాలని కోరారు. మాస్టర్ ప్లాన్ తో సుడా అభివృద్ధి పనులుపై చర్చించారు. అభివృద్ధి పనులలో నాణ్యత విషయంలో నిక్కచ్చిగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీపీవో ఆంజనేయులు,ఈఈ రొడ్డ యాదగిరి,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్,ఎసిపిలు బషీర్,వేణు,శ్రీధర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలి...

**కరీంనగర్ రూరల్,జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడానికి తల్లి దండ్రులు ముందుకు రావాలని ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షలలో అర్హత సాధించిన ఉపాధ్యాయులు మంచి బోధన అందిస్తారన్న విషయం తల్లి దండ్రులు గ్రహించాలని సు డా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో ఉపాధ్యాయులు తల్లి దండ్రులు గ్రామస్తులతో కలిసి సు డా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకు ఇస్తున్న ప్రోత్సాహాలను తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్ని వసతులతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందిస్తుందని ప్రైవేట్ పాఠశాలలో చదివితేనే బాగా చదువుకుంటారన్న అపోహను వీడాలని నరేందర్ రెడ్డి సూచించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆనందం, హెడ్ మాస్టర్ నారాయణ స్వామి, ఉపాధ్యాయురాలు సుధారాణి స్థానిక నాయకులు స్వామి గౌడ్,మడుపు మోహన్,శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించిన వొడితల ప్రణవ్...

● ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్..

● ధర్మరాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం, భావోద్వేగం

● ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..







**హుజూరాబాద్,జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):** పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. ధర్మరాజ్ పల్లిలోపైలెట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను స్వయంగా గ్రామస్తుల తో కలిసి పరిశీలించారు. ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో మహిళ లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సంతోషంగా ఉందని లబ్ధిదారులు అంటున్నారు. **వొడితల ప్రణవ్ ఆపద్బాంధవుడు.** గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాటఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను ఆ కుటుంబానికి అందజేశారు. **-కాంగ్రెస్ ప్రభుత్వం ను విమర్శించే నైతిక అర్హత బి.ఆర్.ఎస్ పార్టీ కి లేదు.** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. పదేళ్లుగా ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## మహా కవి శ్రీశ్రీ 42వ వర్ధంతి

● తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 16,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈ సి ఐ ఎల్- కమలానగర్ లోని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మహాకవి శ్రీ శ్రీ 42వ వర్ధంతి సందర్భంగా నీరాజనం కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో జరిగింది. నీరాజనం కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగ మహాకవి శ్రీశ్రీ చిత్రపటానికి గ్రంథాలయోద్యమ నాయకురాలు శారద, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ నాయకులు వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ శ్రీ శ్రీ మహాప్రస్థానం రాసిన కాలపు నేపథ్యాన్ని ఆయన కవిత్వం వైవిధ్యాన్ని వివరిస్తూ వ్యాసాన్ని చదివి వినిపించారు. అంతేకాకుండా పత్రికలో ప్రచురించిన శ్రీశ్రీ తన మరణం వాంగ్మూలాన్ని తెలియజేస్తూ తన మరణానంతరం తన భౌతిక కాయాన్ని పరిశోధన నిమిత్తం మెడికల్ కాలేజీలకు ఇవ్వాలని రాసిన విషయం తెలియజేశారు. కృష్ణమాచార్యులు మాట్లాడుతూ శ్రీ శ్రీ రచించిన కవిత్వం శ్రామికులకు అండదండలుగా నిలిచిందని కవిత్వం చదివి వినిపించారు. శారద, రుక్కయ్య , కర్రె మల్లేషం, గుమ్మడి హరిప్రసాద్ గొడుగు యాదగిరి రావు లు వివిధ కవితలను ఉత్తేజ పూరితంగా చదివి వినిపించారు. అనంతరం సభికులందరూ మహాకవి శ్రీశ్రీ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, జె చంద్రశేఖర్, కోమటి రవి, బాలు, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, శివన్నారాయణ, గౌసియా, శోభ, సివియర్ జర్నలిస్టులు ఎన్ శ్రీనివాస్ రెడ్డి, ఎండి హుస్సేన్, సంపత్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## 18న హుజురాబాద్‌లో క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

● నాలుగో తరగతి విద్యార్థులకు అవకాశం ఎంఈఓ భూపతి శ్రీనివాస్ వెల్లడి.

**హుజురాబాద్, జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 18న క్రీడా పాఠశాల ప్రవేశ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ భూపతి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఎమ్మార్సీ భవనంలో మండలంలోని ఫిజికల్ డైరెక్టర్లు (పీడీలు), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లతో (పీఈటీలు) నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, నాలుగో తరగతి చదువుతూ, సెప్టెంబర్ 1, 2016 నుండి ఆగస్టు 31, 2017 మధ్య జన్మించిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు. ఇదివరకే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ ఫారమ్ (లాగిన్ అయిన తర్వాత), నాలుగో తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్, 5 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని సూచించారు. బుధవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల ఎస్జీఎఫ్ కన్వీనర్ చిరుత శ్రీనివాస్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.



# భక్తుల పాలిట కొంగు బంగారం.... శుభప్రదుడు శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి...

- ధార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ రామ సాయి దేవాలయము...
- దేవాలయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ఈనెల 18న...

**తిమ్మాపూర్,జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలను 18 వ తేదీ బుధవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం, అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆలయ అధ్యక్షులు చిందం నరసయ్య తెలిపారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత కలిగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి .సమస్త భక్తుల పాలిట కొంగు బంగారం మారి శుభప్రదుడు గా నిలిచారు. ప్రధానంగా శ్రీరామ భక్తుడైన ఆంజనేయ స్వామి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మనకు ఎక్కువ భయం వేసిన ఏదైనా జరిగిన వెంటనే శ్రీ ఆంజనేయం, ప్రసన్న ఆంజనేయం అంటూ హనుమంతుని తలుచుకుంటాం. అంజన్నను స్మరిస్తే సకల, భూత, ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. ముఖ్యంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామినీ కొలిచేవారికి శివ, విష్ణు ఇద్దరు దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుంది. ఎంతో విశిష్టత కలిగిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామినీ నిష్టతో ఆరాధిస్తే అన్ని వ్యాధులు, పీడలు, బాధలు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. పంచముఖాలలో ఉండే స్వామివారి ముఖానికి ఒక్కో గుణం ఉంటుంది. అయితే హనుమంతుడు ప్రధాన ముఖంగా ఉంటుంది.





ఈ ముఖాన్ని చూస్తే ఇష్ట సిద్ధి కలుగుతుంది. నృసింహుహ ముఖం అభీష్ట సిద్ధి కలుగుతుంది. సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి ఉంటుంది. కుడివైపు చివరన ఉండే వరాహ ముఖం దాన ప్రవృత్తిని, ఎడమవైపు చివరన ఉండే హయగ్రీవముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీ పంచముఖ హనుమాన్ కి ఉన్న 10 చేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చే విపత్తుల నుంచి భక్తులను



కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. అందుకే శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శుభప్రదుడుగా,భక్తుల పాలిట కొంగు బంగారం గా నిలిచారు. అలాగే శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ పట్టాభి సీత రామచంద్రస్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ అధిపతి దేవతలు (సతీ సమేత నవగ్రహది దేవతలు), శ్రీ శివాలయం, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి (శ్రీ సుబ్రహ్మణ్యస్వామి), శ్రీ సాయిబాబాలను దర్శించుకోవడానికి నిత్యం ఎంతోమంది భక్తులు తరలివస్తుండడంతో, ఇక్కడి ప్రాంతం ధార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రంగా విరార్జిల్లుతుంది. వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగే వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ప్రత్యేక పూజ, హోమ, అభిషేక కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని,తీర్థ అన్నప్రసాద లను స్వీకరించాలని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య విజ్ఞప్తి చేశారు.






## ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ చేయించుకున్న జిల్లా కలెక్టర్: పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్ జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నాసల్ ఎండోస్కోపీ సర్జరీ చేయించుకున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా జరిగిన తొలి అత్యవసర ఎండోస్కోపీ నాసల్ సర్జరీగా పేర్కొన్నారు. ఉన్నతాధికారులు, వారి కుటుంబ సభ్యుల డెలివరీలు మాత్రమే జరిగాయన్నారు. కానీ మొదటిసారి ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ సర్జరీ చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం!



**హుజూరాబాద్,జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):**హుజురాబాద్ సోమ వారం విడుదలైన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలలో కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు మరోసారి రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటారు. అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించి తమ విద్యా సంస్థకు గొప్ప కీర్తిని తెచ్చిపెట్టారు. **ఎంపీసీ విభాగంలో అగ్రస్థానం:** ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో కె. నీతు 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచింది. అదేవిధంగా, పి. సహస్ర, వి. సంజన 467 మార్కులు, గణమి అఫ్నా, ఎన్. చరితార్థి, ఎ. తనుశ్రీ, పి. యశశ్రీ 466 మార్కులు సాధించి తమ ప్రతిభను నిరూపించుకున్నారు. **బీపీసీ విభాగంలో మెరుగైన ఫలితాలు:** బీపీసీ విభాగంలో ఎస్. నాగ విశిష్ట 440 మార్కులకు గాను 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. అదే క్రమంలో జి. వైష్ణవి 437 మార్కులు, ఆర్. శ్లేష 436 మార్కులు, హాజరా సాదత్ 435 మార్కులు సాధించారు.సీఈసీ విభాగంలోనూ సత్తా చాటిన విద్యార్థిని, ఎన్. గోమతి 500 మార్కులకు గాను 494 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచింది.ఈ అద్భుత విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన వేణు మాధవ్, డైరెక్టర్లు చి. రాజేశ్వర్ రెడ్డి, కె. తిరుపతి రెడ్డి, కె. ప్రవీణ్ రెడ్డి, జె. ప్రకాశ్ రెడ్డి అధ్యాపక బృందం ఘనంగా అభినందించారు. విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు అధ్యాపకుల బోధనా నైపుణ్యం ఈ విజయానికి కారణమని వారు పేర్కొన్నారు.

## బేడ బుడగ జంగాలకు ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ

- కాంగ్రెస్ చొరవతో నెరవేరిన దశాబ్దాల కల.
- బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు,



**హుజూరాబాద్,జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ పట్టణం లోని బేడ బుడగ జంగాల కాలనీలో నివసిస్తున్న సుమారు 15 మంది లబ్ధిదారులకుసోమ వారం రోజు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. మెరుగైన జీవన పరిస్థితుల కోసం బేడ బుడగ జంగం జన సంఘం ఎప్పటి నుంచో చేస్తున్న డిమాండ్‌ను ఇది నెరవేర్చింది.గత మూడు దశాబ్దాలుగా హుజూరాబాద్ పట్టణంలో నివసిస్తున్న బేడ బుడగ జంగాల కాలనీ అభివృద్ధి విషయంలో స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు నిర్లక్ష్యం వహించారని ఆ సంఘం నివేదించింది. అయితే, ఈ సమస్యను హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆయన వేగంగా స్పందించారు.కేవలం మూడు నెలల క్రితం, కాలనీలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి సుమారు 30 టిప్పర్ల మొరం పోయించారు. అనేక కుటుంబాలు ఇంకా పూరి గుడిసెలలో నివసిస్తున్నారని తెలుసుకున్న ప్రణవ్ బాబు, వెంటనే 15 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించారు. తమ సమస్యలపై తక్షణమే, సమర్థవంతంగా స్పందించిన ప్రణవ్ బాబుకు బేడ బుడగ జంగం జన సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ పంపిణీ కార్యక్రమానికి హుజూరాబాద్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల తిరుపతి, హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత, 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర నాగరాజు అతిథు లుగా హాజరయ్యారు. బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పా టి లింగయ్య, రాష్ట్ర నాయకులు వాన రాశి జాన్, సమ్మయ్య,రేవెల్లి వెంకటేష్, చింతల అంజి, భూతం అంజి, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాన రాశి సమ్మక్క, నాగలక్ష్మి, రజిత, రాజేశ్వరి, కోమల, లక్ష్మి ఈ కార్య క్రమనికి హాజరయ్యారు.

## నిందితులను పట్టుకున్న చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సై బి.వంశీకృష్ణ.



**చొప్పదండి,జూన్16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో వెంకటయ్యపల్లి గ్రామంలో తేది 08.06.2025 న జరిగిన దొంగతన కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. విచారణలో భాగంగా, తేది 13.06.2025 న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం 20 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన అనంతరం వారిని జైలుకు తరలించారు.దీనితో పాటు, ఈరోజు ఈ కేసు లో భాగంగా మరొక నిందితుడు అయిన పిట్టల అరవింద్, అంజయ్య, రామారావుపల్లి గ్రామం, చందుర్తి మండలం వాసిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి 3 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని జైలు కు తరలించారు.ఈ ఆపరేషన్‌లో సీఐ చొప్పదండి ఏ. ప్రదీప్ కుమార్, బి. వంశీ కృష్ణ (గంగాధర పోలీస్ స్టేషన్), మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కేసుకు సంబంధించి మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఐ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. త్వరలోనే మిగిలిన నిందితులను కూడా పట్టుకుంటామని ఆయన చెప్పారు.



## ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన వొడితల ప్రణవ్..

- హుజూరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుతున్న పేదల సొంతింటి కలబీ.. లబ్ధిదారుల హర్షం



**హుజూరాబాద్,జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):**హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి వొడితల ప్రణవ్ సోమవారం నాడు పెద్దపాపయ్యపల్లి, ధర్మరాజ్‌పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించారు. పదేళ్ల తర్వాత పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని ఈ సందర్భంగా ప్రణవ్ స్పష్టం చేశారు. పెద్దపాపయ్యపల్లి గ్రామంలో మంజూరైన 27 ఇందిరమ్మ ఇళ్లలో 20 మంది లబ్ధిదారులకు ప్రణవ్ పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం పైలట్ ప్రాజెక్టుగా ధర్మరాజ్‌పల్లిలో నిర్మిస్తున్న ఇళ్లను ఆయన పరిశీలించారు. ఇళ్లను పరిశీలిస్తున్న సమయంలో లబ్ధిదారులు భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్లుగా గుడిసెల్లో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు ప్రభుత్వం ఇళ్లు ఇచ్చి ఆదుకుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో అకాల వర్షానికి ఇల్లు కూలిపోయిన గుండేటి సరిత అనే మహిళకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆమెకు పట్టాను అందజేశారు.ప్రణవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్లను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిందని, గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి, రెండో విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిందని అన్నారు. ఇది పేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ప్రణవ్ పేర్కొన్నారు. పదేళ్లుగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వని వారికి ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ పథకమైనా ప్రజలకు చేరువ చేస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన జడ్పీ సీఈవో

**రామన్నపేట జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రైతు నేస్తం వెల్లంకి రైతు వేదిక లో జరిగిన కార్యక్రమానికి జెడ్పీ సీఈవో ముఖ్యఅతిథిగా హాజరైనారు ఇందిరమ్మ ఇండ్లపై వెల్లంకి గ్రామంలోరివ్యూ మీటింగ్ నిర్వహించినారు.నర్సరీలను రామన్నపేట ఎంపీడీవో యాకూ బ్ నాయక్‌తో కలిసి పరిశీలించినారు రామన్నపేటలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమానికి రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్అగ్రికల్చర్ ఆఫీసర్ ఎజాజ్ అలీ ఖాన్ ఏపిమ్. రాంప్రసాద్ఏ ఈ ఓ లు మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు మహిళా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## హైయ్యేస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్న ఈదునూరి శంకర్

**గోదావరిఖని:జూన్16(పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపెల్లి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రక్తదాన దినోత్సవ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించినందుకు గోదావరిఖనికి చెందిన ఈదునూరి శంకర్ కు ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హయ్యెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు, ప్రశంస పత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా 22 సంవత్సరాలుగా ఈదునూరి శంకర్ చేస్తున్న యువజన, చైతన్య ,సేవా, కార్యక్రమాలపై కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ సాదుల వెంకటేశం రాజగోపాల్ , శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు పాల్గోన్నారు



# పంట మార్పిడి ద్వారా రైతులు అధిక లాభాలను సంపాదించాలి: సీఎం రేవంత్ రెడ్డి

**● సంవత్సరన్నర కాలంలో రైతులు సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం ● 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ ● రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు ● రైతుల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కు ప్రణాళికలు ● రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి బ్రాహ్మణపల్లి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, జూన్ -16 (పిసిడబ్ల్యూ న్యూస్):** పంట మార్పిడి విధానం ద్వారా రైతులు అధిక లాభాలను సంపాదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి అంతర్గాం మండలం బ్రాహ్మణ పల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరయ్యారు. ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికలో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించ లేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు భూ సారం పెరుగుతుందని అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు .సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జోన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్ల, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు. ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తూము రవీందర్, ఎంపీడీవో వేణుమాధవ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# బయ్యారం పెద్ద చెరువులో రాత్రి వేళ అక్రమ మట్టి తోలకాలు..
















**● శని,ఆదివారం అయితే చాలు మట్టి అక్రమార్కులకు పండగే ● చెరువు దగ్గర ఎత్తయినా ప్రదేశంలో గుట్టలుగా మట్టి డంపులు ఏర్పాటు ● ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి ● చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు**

**బయ్యారం,జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నామాలపాడు పరిధిలో ఆదివారం రాత్రి బయ్యారం పెద్ద చెరువు మట్టి కొంతమంది ఇటుక బట్టి వ్యాపారులు మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తొలకాలు సాగిస్తున్నారు. బట్టి యజమానులు వక్రమార్గంలో ప్రభుత్వ ఆదాయానికి రాయాల్టికి గండి కొడుతూ శనివారం, ఆదివారం రాత్రి వేళల్లో నిబంధనలు ఏవి మాకు లేవంటూ రాజు మార్గంలో రాత్రి వేళలో బయ్యారం పెద్ద చెరువులో మట్టిని రెండు జేసిబి యంత్రాల సహాయంతో మట్టి తొవ్వుతూ చెరువు పక్కనే ఉన్న మెట్ట ప్రాంతంలో మట్టిని గుట్టలుగా,డంపులుగా నిలువ చేసుకుంటున్నారు.దీని ద్వారా మైనింగ్ శాఖకు రావాల్సిన రాయాల్టీ లక్షల రూపాయిలకు గండిపెడుతున్నారు.అక్రమ మట్టి తోలకాలు అరికట్టవలసిన అధికారులు మీనా వేషాలు లెక్కడుతూ మాకేమీ పట్టవంటూ అక్రమ మట్టి తోలకాలపై కన్నెత్తి చూడకపోవడంపై మండల ప్రజలలో స్థానికులలో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.మండలంలో సుమారుగా 30 నుంచి 40 ఇటుక బట్టీలు తమ కార్యకలాపాలను నిర్వహిస్తు న్నాయి. వీటిలో కొన్ని బట్టీల యజమానులు,తమ రాజకీయ పలుకుబడితో ఎటువంటి అనుమతి లేకుండా,తమ కార్యకలా పాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.బట్టి వ్యాపారులు తమ మట్టి కోసం అనుమతుల లేకుండా చెరువు శిఖం భూము లలో కొంతమంది ఎటువంటి సేద్యం చేయకున్నా గతంలో రెవె న్యూ అధికారులు సుమారుగా వందల మంది రైతులకు, నామలపాడు,రాయకుంట చెరువు, ముందు కొత్తగూడెం, సుద్దరేవు, కిష్టాపురం, కాచన పల్లి, మూలపోచారం గ్రామాల రైతులకు సాగు పట్టాలు ఇచ్చి ఉన్నారు.ఇదే అదునుగా భావించి శిఖం భూములలో సేద్యం కానీ భూములను రికార్డులలో చూపెట్టి మైనింగ్ శాఖ ద్వారా మట్టి అనుమతులు పొంది,తమకు కావల సిన మట్టిని మైనింగ్ శాఖకు రాయాల్టీ ద్వారా క్యూబిక్ మీటర్ కి 45 రూపాయలు చొప్పున మీ సేవ ద్వారా ఆన్లైన్ ద్వారా చెల్లించి మట్టిని తరలిస్తున్నారు.ఇంతవరకు బాగానే ఉన్నా, కొంతమంది నిబంధనలకు తూట్లు పొడుస్తూ,మైనింగ్ శాఖ,రెవిన్యూ,ఐబి శాఖ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు.


## గుట్టలుగా మట్టి డంపులు..!

చెరువులో మట్టిని పలుచోట్ల డంపులుగా నిలువ చేసిన మట్టి సుమారుగా 1500 నుండి 2000 ట్రాక్టర్ ల మట్టి డంపులుగా నిల్వ చేసి, నిలువచేసిన మట్టి ని బట్టి యజమానులు, తమ తమ భట్టిలలో ఉన్న మట్టి వాడకం తర్వాత,నిల్వ చేసిన మట్టిని (డంపులను) అన్ సీజన్ టైములో ట్రాక్టర్ లతో వారి,వారి బట్టీలకు తరలించనున్నట్లు స్తానికులు ఆరోపిస్తున్నారు.

## ఇరిగేషన్ అధికారి కృష్ణ వివరణ కోరగా....

బయ్యారం చెరువు మట్టి అనుమతులపై ఇరిగేషన్ శాఖ ఎటువంటి అనుమతులను మంజూరు చేయలేదు.చెరువు శిఖం భూములలో గతంలో రెవెన్యూ అధికారులు మట్టి కోసం రైతుల పట్టా శిఖం భూములలో మట్టి అనుమతులు ఇచ్చారు.మట్టి విషయంపై మాకేమి సంబంధం లేదు.

## మహబూబాబాద్ జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణను వివరణ కోరగా..



బయ్యారం చెరువు మట్టి అక్రమ తోలకాలపై వివరణ కోరగా మే 14 నుండి మే 30 వరకు నామాలపాడు ఇటుక బట్టి వారు ఏడుగురు మాత్రమే మా నుండి అనుమతి తీసుకుని ఒక్కొక్కరు 300 నుండి 500 క్యూబిక్ మీటర్లకు మాత్రమే ఆన్ లైన్ ద్వారా అనుమతి పొంది మట్టి తీసుకున్నారని,ఈ మధ్య కాలంలో ఎవరికి మా శాఖ నుండి మట్టి అనుమతులు మంజూరు చేయలేదు. ఎవరైనా రాత్రి సమయంలో చెరువు శిఖం భూమిలో అక్రమ మట్టి తోలకాలు చేసినట్లయితే,వారి అక్రమ డంపులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,చర్యలు తీసుకునేందుకు, తాహశీల్దార్‌కు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని దీనిపై రెవెన్యూ ,పోలీస్,ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా రైడింగ్ నిర్వహించి,యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## బయ్యారం మండల తాహశీల్దార్ నాగరాజు వివరణ కోరగా.....

బయ్యారం పెద్ద చెరువు పరిధిలో ఈ సంవత్సరం జూన్ 1 నుండి నేటి వరకు ఎవరికీ శిఖం రైతులు పట్టా భూముల నుండి మట్టి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదు.ఎవరు మట్టి అనుమతులు పొందలేదు.ఎవరైనా అక్రమ మట్టితోలకాలు నిర్వహిస్తే,రెవిన్యూ యాక్ట్ ప్రకారం, వాహనాలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.



## బీసీసీఐపై తీవ్ర ఆరోపణలు చేసిన

# యువీ తండ్రి యోగరాజ్ సింగ్

భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. 2011లో భారత జట్టు ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, నాటి బీసీసీఐ సెలెక్టర్లు పలువురు సీనియర్ ఆటగాళ్ల కెరీర్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీశారని ఆయన మండిపడ్డారు. ఇటీవల ఓ క్రీడా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2011-12 సంవత్సరాల్లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా పర్యటనలలో భారత జట్టు ఘోరంగా విఫలమైన అనంతరం, ఏకంగా ఏడుగురు కీలక ఆటగాళ్లను పాతాళంలోకి తొక్కేశారని యోగరాజ్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఎలాంటి కారణం లేకుండా మీరు ఆ కుర్రాళ్లను నాశనం చేశారు," అంటూ యోగరాజ్ సింగ్ ఆనాటి సెలెక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో కీలక సభ్యులైన గౌతమ్ గంభీర్, యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్, మహమ్మద్ కైఫ్, వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్ వంటి వారిని క్రమంగా పక్కన పెట్టారని ఆయన ఆరోపించారు. రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్ ఆ తర్వాత టెస్ట్




క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించగా, మిగిలిన ఆటగాళ్లను అన్ని ఫార్మాట్ల నుంచి దశలవారీగా తప్పించారని, 2015 ప్రపంచ కప్ ప్రణాళికల్లో వారికి చోటు దక్కకుండా చేశారని యోగరాజ్ సింగ్ గుర్తు చేశారు. ఆ సమయంలో ఎంఎస్ ధోనీ కెప్టెన్సీ చుట్టూ నెలకొన్న గందరగోళాన్ని కూడా యోగరాజ్ సింగ్ ప్రస్తావించారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు 0-4 తేడాతో వైట్‌వాష్ అయిన తర్వాత, మాజీ క్రికెటర్ మొహిందర్ అమర్నాథ్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ ధోనీని కెప్టెన్సీ నుంచి తొలగించాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు. అయితే, అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు ఎన్. శ్రీనివాసన్ జోక్యం చేసుకుని ఆ నిర్ణయాన్ని అడ్డుకున్నారని యోగరాజ్ సింగ్ ఆరోపించారు. గతంలో, 2012లో సీఎన్ఎన్-ఐబీఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మొహిందర్ అమర్నాథ్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. సెలెక్టర్లను స్వతంత్రంగా పనిచేయనివ్వడం లేదని, భారత క్రికెట్ ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ తమకు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు యోగరాజ్ గుర్తు చేశారు. అంతర్గత ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, ధోనీ 2014 చివరి వరకు టెస్టుల్లో కెప్టెన్‌గా కొనసాగాడు. ఆ తర్వాత 2017 జనవరి వరకు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో జట్టును నడిపించాడు. అనంతరం విరాట్ కోహ్లీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు.



## వైజాగ్ లో టీమిండియా మ్యాచ్.. కివీస్ తో తలపడనున్న భారత్

ఆంధ్రప్రదేశ్ లోని క్రికెట్ అభిమానులకు, ముఖ్యంగా విశాఖపట్నం వాసులకు శుభవార్త.. త్వరలో విశాఖలో టీమిండియా మ్యాచ్ జరగనుంది. వచ్చే ఏడాది ప్రారంభంలో న్యూజిలాండ్ తో టీ20 సిరీస్ జరగనుంది. ఐదు మ్యాచ్ ల ఈ సిరీస్ లో నాలుగవ టీ20 మ్యాచ్ కు విశాఖపట్నం వేదిక కానున్నట్లు సమాచారం. 2026 జనవరి 21 నుంచి జనవరి 31 వరకు భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో భాగంగా నాలుగవ టీ20 మ్యాచ్‌ను జనవరి 28న విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. దీంతో స్థానిక క్రికెట్ ప్రేమికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా హైదరాబాద్ లేదా వైజాగ్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌లు పెద్దగా జరగకపోవడం, కేవలం ఐపీఎల్ మ్యాచ్‌లకే పరిమితం కావడంతో ఈ వార్త ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, ఈ సిరీస్ కు సంబంధించిన మ్యాచ్‌ల వేదికల్లో హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి చోటు దక్కలేదని తెలుస్తోంది. కేవలం విశాఖపట్నంలో మాత్రమే ఒక టీ20 మ్యాచ్ జరగనుండగా, మిగిలిన నాలుగు మ్యాచ్‌లను నాగ్‌పూర్, రాయ్‌పూర్, గువహటి మరియు తిరువనంతపురం నగరాల్లో నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ వార్తల నేపథ్యంలో, మ్యాచ్ టికెట్ల కోసం ఇప్పటినుంచే సిద్ధం కావాలంటూ కొందరు అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే, దీనిపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.




## పీడకలలా అరంగేట్రం.. 4 ఓవర్లలో 81 పరుగులు.. ఐర్లాండ్ బౌలర్ చెత్త రికార్డు!

ఐర్లాండ్ ఫాస్ట్ బౌలర్ లియామ్ మెక్కార్తీ నిన్న వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అయితే, ఈ అరంగేట్ర మ్యాచ్ అతనికి పీడకలను మిగిల్చింది. ఐర్లాండ్‌లోని బ్రెడీలో జరిగిన ఈ మ్యాచ్‌లో అతను వేసిన నాలుగు ఓవర్ల కోటాలో ఏకంగా 81 పరుగులు ఇచ్చాడు. దీంతో టీ20లలో అత్యధిక పరుగులు సమర్పించుకున్న రెండో బౌలర్‌గా లియామ్ అవాంఛిత రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ జాబితాలో గాంబియాకు చెందిన మూసా జోబర్తే 93 రన్స్‌తో టాప్‌లో ఉన్నాడు. జింబాబ్వేపై అతడు ఈ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అతని తర్వాత ఇప్పుడు లియామ్ రెండో స్థానాన్ని అక్రమించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. దాంతో బ్యాటింగ్‌కి దిగిన కరేబియన్ జట్టు అరంగేట్ర బౌలర్ అయిన లియామ్ మెక్కార్తీ బౌలింగ్‌లో భారీగా పరుగులు రాబట్టుకుంది. వెస్టిండీస్ ఇన్నింగ్స్ ఐదవ ఓవర్‌లో అతడు బౌలింగ్‌కు దిగాడు. తొలి ఓవర్‌లోనే ఏకంగా 21 పరుగులు సమర్పించుకున్నాడు.

ఆ తర్వాత తన రెండవ ఓవర్ వేసిన లియామ్.. అందులో 24 పరుగులు ఇచ్చాడు. విండీస్ బ్యాటర్ లూయిస్ మొదటి నాలుగు బంతుల్లో 6, 4, 4, 4 పరుగులు సాధించాడు. అనంతరం హెూప్ చివరి బంతికి మరో సిక్సర్ బాదడంతో మొత్తం 24 రన్స్ వచ్చాయి. ఇక, మూడో ఓవర్‌లో 18 రన్స్ ఇచ్చిన లియామ్... నాలుగో ఓవర్‌లోనూ సేమ్ సీన్ రిపీట్ అయింది. ఆఖరి ఓవర్‌లో కూడా 18 పరుగులు సమర్పించుకుని, మొత్తంగా తన నాలుగు ఓవర్ల కోటాలో 81 రన్స్ ఇచ్చాడు. దీంతో విండీస్ జట్టు తొలుత నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 256 పరుగుల భారీ స్కోర్ చేసింది. 257 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన ఐర్లాండ్ నిర్ణీత ఓవర్లలో 194 పరుగులకే పరిమితమైంది. దీంతో కరేబియన్ జట్టు 62 పరుగుల తేడాతో బంపర్ విక్టరీ నమోదు చేసింది.

## నన్ను రిటైర్ అవ్వమన్నాడు.. కరుణ్ నాయర్ సంచలన వ్యాఖ్యలు!



భారత జట్టులో చోటు దక్కించుకోవడం కంటే కూడా రీఎంట్రీ ఇవ్వడం చాలా కష్టం. ఎందుకంటే ఎక్కువగా విఫలమైన ఆటగాళ్లే జట్టుకు దూరమవుతారు. వాళ్ల మీద ఫెయిల్యూర్ స్టాంప్ పడిపోతుంది. అలాంటి వాళ్లు తిరిగి టీమిండియాలోకి కమ్‌బ్యాక్ ఇవ్వడం అంత ఈజీ కాదు. బెస్ట్ పెర్ఫార్మెన్స్‌లు ఇస్తూ చాన్నాళ్ల పాటు వేచిచూడక తప్పదు. తీవ్రపోటీని తట్టుకొని అద్భుతంగా రాణించగలగాలి. దీనికి తోడు అదృష్టం కూడా తోడవ్వాలి లేదంటే రీఎంట్రీ కష్టమే. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ విషయంలోనూ ఇదే జరిగింది. ట్రిపుల్ సెంచరీ కొట్టాక టీమిండియాకు దూరమైన అతడు.. ఎట్టకేలకు 8 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్ సిరీస్‌తో కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ తరుణంలో ఓ భారత స్టార్ తనను రిటైర్ అవ్వమన్నాడంటూ అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఓ టీమిండియా క్రికెటర్ నన్ను పిలిచాడు. నువ్వు రిటైర్ అయిపో అని సలహా ఇచ్చాడు. ప్రపంచవ్యాప్తంగా అనేక క్రికెట్ లీగ్స్ జరుగుతున్నాయి. కాబట్టి రిటైర్ అయ్యాక వాటిల్లో ఆడితే నీకు బాగా డబ్బు వస్తుందని సూచించాడు' అని కరుణ్ నాయర్ రివీల్ చేశాడు. ఆ క్రికెటర్ సలహా విని రిటైర్‌మెంట్ తీసుకోవడం పెద్ద విషయం కాదని.. కానీ తనకు డబ్బుల కంటే సవాళ్లను ఎదుర్కోవడమే చాలా ఇష్టమని చెప్పుకొచ్చాడు. ఎప్పటికైనా భారత జట్టుకు తిరిగి ఆడాలనే కోరికతోనే ఇన్నాళ్లూ దేశవాళీ క్రికెట్‌లో కొనసాగానని నాయర్ పేర్కొన్నాడు.

## మహిళల వరల్డ్ కప్ లో భారత్ వర్సెస్ పాకిస్థాన్..

### అక్టోబర్ 5న కొలంబో వేదికగా ఈ హై-వోల్టేజ్ మ్యాచ్




పుష్కర కాలం తర్వాత భారత్ మహిళల వన్డే ప్రపంచ కప్‌కు ఈ ఏడాది మనదేశం ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభమవుతుంది. భారత్ చివరిసారిగా ఈ ఈవెంట్‌కు 2013లో ఆతిథ్యం ఇచ్చింది. ఇక, ఇండియా ఆతిథ్యం ఇస్తున్న ఈ ఐసీసీ టోర్నీలో దాయాదుల పోరు ప్రత్యేక ఆకర్షణ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో ఈ మ్యాచ్ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుంది అని ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, తాజాగా ఐసీసీ ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ జరిగే వేదిక, తేదీని ప్రకటించింది. అక్టోబర్ 5న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో దాయాదుల పోరు జరగనుంది. కాగా, బీసీసీఐ, పీసీబీ మధ్య హైబ్రిడ్ హెూస్టింగ్ ఒప్పందంలో భాగంగా పాక్ తన అన్ని మ్యాచ్‌లను కొలంబోలో ఆడుతుంది.

భారత్ ఆడే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

భారత్ తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 30న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో శ్రీలంకతో ఆడనుంది. ఆ తర్వాత అక్టోబర్ 5న కొలంబో వేదికగా పాక్‌తో ఆడుతుంది. అనంతరం అక్టోబర్ 9న విశాఖపట్నంలో దక్షిణాఫ్రికాతో భారత్ తలపడుతుంది. ఆ తర్వాత వరుసగా అక్టోబర్ 12న ఇదే వేదికలో ఆస్ట్రేలియాతో, అక్టోబర్ 19న ఇండోర్‌లో ఇంగ్లాండ్‌తో, అక్టోబర్ 23న గౌహతిలో న్యూజిలాండ్‌తో, అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్‌తో లీగ్ స్టేజీని ముగించనుంది.

టోర్నమెంట్ ఫార్మాట్, వేదికలు

బెంగళూరు, ఇండోర్, గువహతి, విశాఖపట్నం, కొలంబో ఈ ఐదు వేదికలలో మొత్తం 28 లీగ్ మ్యాచ్‌లు, మూడు నాకౌట్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈసారి కూడా 2022లో లానే రౌండ్-రాబిన్ విధానంలోనే టోర్నీ జరుగుతుంది. లీగ్ దశలో ఎనిమిది జట్లు ఒకదానితో ఒకటి ఒకసారి ఆడతాయి. అందులో టాప్-4 జట్లు సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.

మొదటి సెమీ-ఫైనల్: అక్టోబర్ 29 (గువహతి లేదా కొలంబో)

రెండో సెమీ-ఫైనల్: అక్టోబర్ 30 (బెంగళూరు)

ఫైనల్: నవంబర్ 2 (బెంగళూరు లేదా కొలంబో)

ఈసారి టోర్నీకి అర్హత సాధించిన ఎనిమిది జట్లు: భారత్ (ఆతిథ్య దేశం), ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్థాన్, బంగ్లాదేశ్.

## అద్భుత శతకంతో

# అదరగొట్టిన శార్దూల్ ఠాకూర్



ఇంగ్లండ్‌తో కీలకమైన టెస్ట్ సిరీస్‌కు ముందు భారత ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. బెకెన్‌హామ్‌లో నిన్న జరిగిన ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌లో శార్దూల్ అజేయ శతకంతో చెలరేగాడు. కేవలం 68 బంతుల్లోనే 122 పరుగులు బాదాడు. తద్వారా తానెంతటి కీలక ఆటగాడో మరోసారి నిరూపించుకున్నాడు. 2023 తర్వాత టెస్ట్ క్రికెట్‌కు దూరంగా ఉన్న శార్దూల్.. ఈ ప్రదర్శనతో తిరిగి జట్టులో స్థానం కోసం గట్టి పోటీనిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో భారత ప్రధాన జట్టు, ఇండియా-ఏ టీమ్ తలపడ్డాయి. ఇండియా-ఏ తరఫున బరిలోకి దిగిన శార్దూల్.. మూడో రోజు ఆటను 19 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ప్రారంభించాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడి, వేగంగా పరుగులు సాధించాడు. జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ వంటి స్టార్ పేసర్లున్న నాణ్యమైన బౌలింగ్ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొని పవర్ హిట్టింగ్, నాణ్యమైన క్రికెట్ షాట్లతో సెంచరీ పూర్తి చేశాడు. ఇక, ఇదే మ్యాచ్‌లో రెండో రోజు సర్ఫరాజ్ ఖాన్ కూడా కేవలం 76 బంతుల్లో 101 పరుగులు చేసి భారత శిబిరంలో ఉత్సాహాన్ని నింపాడు. నాలుగు రోజుల పాటు జరగాల్సిన ఈ ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌ను జట్టు యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు మూడో రోజే ముగించారు. జూన్ 20న లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ముందు ఆటగాళ్లకు కాస్త విశ్రాంతి లభించనుంది. కొత్త సారథి శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు ఈ సిరీస్‌లో తలపడనుంది. శార్దూల్ ఠాకూర్ ఈ మ్యాచ్‌లో సెంచరీతో పాటు నాలుగు వికెట్లు కూడా పడగొట్టడం విశేషం. ఈ ఆల్‌రౌండ్ ప్రదర్శన, తుది జట్టులో అతని స్థానానికి మరింత బలాన్ని చేకూర్చింది. బ్యాట్, బంతితో రాణించగల సామర్థ్యం ఉన్న శార్దూల్, కీలకమైన ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు సెలెక్టర్ల దృష్టిని బలంగా ఆకర్షించాడు. కీలక సిరీస్‌కు వ్యూహరచన చేస్తున్న సెలెక్టర్లకు శార్దూల్ ప్రదర్శన మరిన్ని సానుకూల అంశాలను అందించిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# 'రాజాసాబ్' టీజర్ వచ్చేసింది..

## వింటేజ్ ప్రభాస్ లుక్‌కి అభిమానులు ఫిదా!




అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన డార్లింగ్ ప్రభాస్ 'రాజాసాబ్' మూవీ టీజర్ విడుదలైంది. క్రేజీ డైరెక్టర్ మారుతి, ప్రభాస్ కాంబినేషన్ లో వస్తున్న కామెడీ హారర్ జోనర్ సినిమా ఇది. టీజర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్ హైలైట్ అని చెప్పాలి. టీజర్‌లో వింటేజ్ ప్రభాస్ లుక్‌కి అభిమానులు ఫిదా అవుతున్నారు. నవ్వు తెప్పించే డైలాగ్స్, హారర్ ఎలివేషన్స్‌తో టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రెబల్ స్టార్ సరసన కథానాయికలుగా నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ నటిస్తున్నారు. 'సలార్', 'కల్కి ఏడీ 2898' వంటి వరుస హిట్ల తర్వాత ప్రభాస్ నటించిన మూవీ కావడంతో 'రాజాసాబ్'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక, తాజాగా విడుదలైన టీజర్ చూస్తుంటే.. ఆ అంచనాలను అందుకునేలానే ఉంది. తమన్ మ్యూజిక్ ఈ సినిమాకు మరో స్పెషల్ అట్రాక్షన్ అని చెప్పాలి. టీజర్‌లో హారర్ ఎలివేషన్స్ సీన్లకు అదిరిపోయే బీజీఎం ఇచ్చారు తమన్. థియేటర్లలో ఇది మరింత ప్రత్యేకంగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. డిసెంబర్ 5న 'రాజాసాబ్' ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 500 రూపాయలతో ముంబైలో దిగిన దిశాపటానీ!




'లోఫర్' తో టాలీవుడ్ కి పరిచయమైన దిశాపటానీ జర్నీ తెలిసిందే. నటిగానూ ఇదే తొలి చిత్రం కావడంతో? చాలా ఆశలతో లాంచ్ అయింది గానీ...అటుపై తెలుగులో ఛాన్సులందుకోలేకపోయింది. కానీ బాలీవుడ్ లో మాత్రం బిజీ అయింది. అందం..అభినయానికి హిందీ పరిశ్రమ ప్రోత్సహించడంతో అవకాశాలు అందుకుంటుంది. 'కల్కి 2898' లో నూ అమ్మడు నటించిన సంగతి తెలిసిందే. సినిమాలో దిశా పటానీ కీలక పాత్రలో అలరించింది. తమిళ్ లోనూ కొన్ని సినిమాలు చేసింది. కానీ అక్కడా కలిసి రాలేదు. 'కంగువ'లో ఈ భామనే నటించింది. కానీ ఫలితం నిరాశపరిచిన సంగతి తెలిసిందే. తాజాగా దిశా పటానీ ముంబైకి ఎలా ల్యాండ్ అయిందన్న విషయాన్ని రివీల్ చేసింది. 'చేతిలో 500 రూపాయలతో ముంబైలో దిగాను. అలాగే ఆడిషన్లకు వెళ్లేదాన్ని. ఎక్కువగా టీవీ వాణిజ్య ప్రకటనల కోసం వెళ్లాను. ఈ క్రమంలోనే ఓ సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. అదే నా మొదటి చిత్రం. కానీ ఆ సినిమా ప్రారంభం కావడానికి ముందే నన్ను తొలగించారు. నా స్థానంలో మరో నటిని తీసుకున్నారు. ఈ విషయంలో నేనేం బాధపడలేదు. కానీ ప్రతీది జరగడానికి ఓ కారణం ఉంటుంది. తిరస్కరణలు నన్ను మరింత రాటు దేలేలా చేసాయి. ఈ దశలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. అయినా ఏ నాడు వెనక్కి తగ్గలేదు. పని చేసుకుంటూ వెళ్లడమే నేర్చుకున్నాను. అదే నాకు గొప్ప కెరీర్ ను అందించింది. ఈ క్రమంలో అవమానాలు..హేళనలు సహజం. వాటిని పట్టిం చుకుంటే జీవితంలో ముందుకెళ్లలేం ' అని తెలిపింది. దిశా పటానీ కుంగ్ ఫూ యోగా అనే చైనా చిత్రం లోనూ నటించింది. ఇందులో జాకీ చాన్ నటించారు. ఇదే సినిమాతో మరికొంత మంది బాలీవుడ్ భామలు నటించారు.

# అఖిల్ లెనిన్ లో ఊహించని సర్ ప్రైజ్..?



అక్కినేని అఖిల్ ఏజెంట్ తర్వాత లెనిన్ సినిమాతో వస్తున్నాడని తెలిసిందే. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ మూవీస్ కలిసి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మురళి కిషోర్ డైరెక్ట్ చేస్తున్నాడు. కిరణ్ అబ్బవరం తో వినరో భాగ్యము విష్ణు కథ తీసి సక్సెస్ అందుకున్న మురళి కిషోర్ నెక్స్ట్ ఛాన్స్ కి కాస్త టైం తీసుకున్నా ఈసారి మరింత క్రేజీ సినిమాతో రాబోతున్నాడని అర్ధమవుతుంది. అఖిల్ సినిమాపై రకరకాల రూమర్స్ వచ్చాయి. ఏజెంట్ తర్వాత రెండేళ్లు అఖిల్ ఖాళీగా ఉన్నాడు. ఐతే అఖిల్ సినిమా అప్డేట్ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కి లెనిన్ అంటూ వచ్చిన టీజర్ సూపర్ బజ్ ఏర్పరచుకుంది. ఫస్ట్ లుక్ టీజర్ తోనే సినిమాపై ఒక ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. ఐతే ఈ సినిమా నిర్మాణంలో కింగ్ నాగార్జున కూడా భాగం అవుతున్నారు. అఖిల్ కి ఎలాగైనా ఒక సూపర్ హిట్ ఇవ్వాలనే ఆలోచనతో నాగార్జున ఈ సినిమా నిర్మాణంలో భాగమయ్యారని తెలుస్తుంది. ఐతే కేవలం నిర్మంచడమే కాదు నాగర్జున అఖిల్ లెనిన్ ఒక సర్ ప్రైజ్ క్యామియో కూడా చేస్తారంటూ టాక్ వినబడుతుంది. నాగార్జున సినిమాల్లో అఖిల్ క్యామియో తెలిసిందే. అఖిల్ తొలిసారి స్క్రీన్ మీద కనిపించింది మనం సినిమాలోనే. ఇక ఆ తర్వాత మళ్లీ ఇద్దరు కలిసి తెర మీద కనిపించలేదు. నాగార్జున, అఖిల్ మల్టీస్టారర్ కథలు వెతుకుతున్నా ఏది అంతగా నచ్చట్లేదు అందుకే అఖిల్ చేస్తున్న లెనిన్ లో ఈసారి నాగార్జున క్యామియో రోల్ చేస్తున్నారని తెలుస్తుంది. అదే నిజం అయితే అఖిల్ సినిమాకు సూపర్ బూస్ట్ వస్తుందని చెప్పొచ్చు. అక్కినేని హీరోల్లో నాగ చైతన్య తనకు సూటయ్యే కథలు చేస్తూ కెరీర్ నడిపిస్తున్నాడు. అఖిల్ కూడా ఏజెంట్ తర్వాత నిరీక్షణకు బ్రేక్ ఇచ్చి లెనిన్ తో వస్తున్నాడు. నాగార్జున కూడా సినిమాలో కనిపిస్తే సినిమాకు మరింత క్రేజ్ ఉంటుంది. మరి లెనిన్ లో కింగ్ ఉన్నాడా లేడా అన్నది త్వరలో తెలుస్తుంది. అఖిల్ ఈ సినిమా తర్వాత ఏమాత్రం లేట్ చేయకుండా మరో సినిమా చేసేలా ప్లాన్ చేస్తున్నాడు. హొంబలె ప్రొడక్షన్స్, యువి క్రియేషన్స్ అఖిల్ తో సినిమాలు చేసేందుకు రెడీగా ఉన్నట్టు టాక్. ఐతే ఆ బ్యానర్ లు చేసే సినిమాలు పాన్ ఇండియా ప్రాజెక్ట్ లు అని తెలుస్తుంది. మరి అఖిల్ నెక్స్ట్ సినిమాల అప్డేట్ బయటకు రావాల్సి ఉంది.





# 'మహానటి'తో సుహాస్ చిత్రం..

రొటీన్ సినిమాలు కాకుండా.. వైవిధ్యమైన సినిమాలు ఎంపిక చేసుకుంటూ.. కెరీర్‌లో ముందుకెళు ంది నటి కీర్తి సురేష్ ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'ఉప్పు కప్పురంబు'. ఈ సినిమాలో సుహాస్ హీరోగా నటిస్తున్నాడు. ఐవి శశి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని ఎల్లనార్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాధిక లావు నిర్మించారు. సినిమా బండి ఫేమ్ వసంత్ మురళీకృష్ణ కథను అందించారు.ఒక గ్రామం అసాధారణమైన సంక్షోభాన్ని ఎదుర్కోవడం.. అక్కడి ప్రజలు దానిని ఎలా పరిష్కరించుకుంటారు.. కీర్తికి ఆ గ్రామానికి ఉన్న సంబంధం ఏంటి అనే కథనంతో ఈ సినిమా తెరకెక్కినట్టు తెలుస్తోంది. అమెజాన్ ప్రైమ్ ఒరిజినల్ మూవీగా ఇది సిద్ధమైంది. తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్ తేదీని చిత్ర యూనిట్ వెల్లడించింది. జూలై 4వ తేదీన ఈ సినిమా అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇందుకు సంబంధించి ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. తెలుగుతో పాటు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి రానుంది.






# రామ్, ఉపేంద్రపై కీలక సన్నివేశాలు

%ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన సూపర్ స్టార్ సూర్యకుమార్ అనే పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫాక్టరీలో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో రామ్, ఉపేంద్ర పాల్గొంటున్నారు. కీలక టాకీ పార్ట్ షూట్ చేస్తున్నారు. రామ్, ఉపేంద్ర కాంబినేషన్‌లో వచ్చే ఈ సీన్స్ సినిమాలో మేజర్ హైలెట్‌గా ఉండబోతున్నాయి. ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్స్ కథానాయికగా నటిస్తోంది.

# గతంలో కంటే ఇప్పుడే నేను బాగున్నా: సమంత

సినీ నటి సమంత తన తాజా ఇంటర్వ్యూలో జీవితం, విజయం, వ్యక్తిగత ఎదుగుదలపై పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. గత కొంతకాలంగా వెండితెరకు దూరంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం తాను మానసికంగా ఎంతో దృఢంగా, సంతోషంగా ఉన్నానని ఆమె తెలిపారు. నాగచైతన్యతో విడిపోయిన తర్వాత ఒంటరిగానే జీవితాన్ని సాగిస్తున్న సమంత, ప్రస్తుతం తన కెరీర్‌పై పూర్తి దృష్టి సారించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ, "కీర్తి ప్రతిష్టలకు అతీతంగా, స్వేచ్ఛగా జీవితాన్ని గడపడమే నిజమైన విజయమని నేను భావిస్తున్నాను. గత రెండేళ్లుగా నేను నటించిన సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాలేదు. ఈ విరామంలో నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను, వ్యక్తిగతంగా ఎంతో సాధించాను. జీవితంలో ఒకే వృత్తానికి పరిమితం కాకుండా స్వేచ్ఛగా వృద్ధిలోకి రావడం, పరిణితి సాధించడం అన్నింటికంటే ముఖ్యం" అని వివరించారు. తనకు రెండేళ్లుగా విజయాలు లేవని చాలా మంది అనుకోవచ్చని, కానీ గతంలో కంటే ఇప్పుడు తాను మెరుగ్గా ఉన్నానని సమంత పేర్కొన్నారు. "ప్రతి రోజూ ఉత్సాహంగా నిద్రలేస్తున్నాను. నా జీవితాశయం దిశగా స్పష్టమైన ఆలోచనలతో ముందుకు సాగుతున్నాను. ఒక రకంగా చెప్పాలంటే, ఇప్పుడే నేను ఉన్నతమైన విజయాలను ఆస్వాదిస్తున్నాను" అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సమంత స్వీయ నిర్మాణంలో 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నారు. దీంతో పాటు, హిందీలో 'రక్త్ బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లో కూడా కనిపించనున్నారు.

